
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 93 హైదరాబాద్ సోమవారం 27 - 11 - 2023 పేజీలు : 02 వెల : 04






## బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బిజెపిని గెలిపించండి

తెలంగాణవీణ, ఉప్పల్ ; బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బిజెపిని గెలిపించండి అని బీజేపీ అభ్యర్థి ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.తెలంగాణ లో సామాజిక న్యాయం బిజెపి తోనే సాధ్యమౌతుందని ఉప్పల్ బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఉప్పల్ కొమ్మిరెడ్డి కృష్ణారెడ్డి గార్డెన్లో లో జరిగిన బిసిల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూళ్ల వీరేందర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభాకర్ బిసి సోదరులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ లో బహుజనుల ఆత్మగౌరవం నిలబడాలన్నా, ఒక బిసి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని పాలించాలన్నా బిజెపిని గెలిపించాలని కోరారు. తెలంగాణ వచ్చిన తర్వాత మొదటి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తామని తెలంగాణ ప్రజలను కేసిఆర్ మోసం చేశాడని అన్నారు. ఎన్ని సంవత్సరాలైనా బిఆర్ఎస్ లో ఒక బిసి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వుందా? అని ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ వచ్చిన తర్వాత బాగుపడింది ఒక్క కేసిఆర్ కుటుంబమే అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సకలజనుల సర్వే చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా ఆయా కులాలకు వెయ్యి కోట్లు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పి వంద కోట్లు కూడా ఖర్చుపెట్టలేదన్నారు. కేసిఆర్ తర్వాత కేటిఆర్ సిఎం అవుతాడే గాని, ఏ బిసి నాయకుడు బిఆర్ఎస్ లో ముఖ్యమంత్రి కాలేడని అన్నారు.కానీ బిజేపి మాత్రమే తెలంగాణ లో ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిందని ప్రభాకర్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ మొత్తం తిరుగుతూ బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని చెబుతున్నారు. సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ లో బిసి ముఖ్యమంత్రి ని చేస్తామని తిరుగుతున్నారు. మంద కృష్ణ మాదిగ కూడా తెలంగాణ లో బిసి ముఖ్యమంత్రి నినాదానికి మద్దతు ఇచ్చారు. బిసి. ఉద్యమ నాయకుడు ఆర్. కృష్ణయ్య కూడా బిజేపి కి మద్దతు పలికారు అన్నారు. ప్రజల కోసం పని చేసే నన్ను ఆదరించి గెలిపించాలని ప్రభాకర్ ప్రజలను కోరారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇస్తే ఎంత అభివృద్ధి చేశానో చూశారు.ఈసారి బడుగు బలహీన వర్గాలంతా కలిసి నన్ను ఎన్నుకుంటే సబ్బండ వర్గాలకు అండగా వుంటానని ప్రభాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిహెచ్ శ్రీనివాస్, బాలచందర్, ఏబూరి యాదగిరి,

## ప్రభుత్వ ఆసుపత్రులకే మహిళల క్యూ

### మంత్రి కేటీఆర్



తెలంగాణవీణ, హైదరాబాద్ ; తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్లలోని వీరన్నపల్లి మండలంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. గిరిజన మండలంలో పర్యటించిన కేటీఆర్ ప్రతి తాండాలో సేవాలాల్ మహారాజ్ భవనం నిర్మిస్తామన్నారు. మండల కేంద్రంలో బంజారా భవనం కూడా కట్టిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ దవాఖానాలకు పోమని మహిళలు పాటలు పాడుకున్న పరిస్థితిని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్ కిట్ ఇస్తున్నారు. ఇప్పుడు కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రులకే మహిళలు క్యూ కడుతున్నారని చెప్పుకొచ్చారు మంత్రి కేటీఆర్. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి.. పట్టాలిచ్చి వాటిని తమ అవసరాలకు అమ్ముకునేందుకు, తాకట్టు పెట్టుకునేందుకు సౌలభ్యం కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ ఉన్నప్పుడు కరెంట్, రైతు భీమా ఇచ్చారా అని ప్రజలను ప్రశ్నించారు కేటీఆర్. కానీ బీఆర్ఎస్ పాలనలో 24గంటలు కరెంట్, నీళ్లు, రైతు బంధు అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటలు కరెంట్ ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను ప్రస్తావించారు. కాంగ్రెస్ రైతులకు ఏమైనా చేసిందా.. ఒక్క రూపాయి అయినా రైతుల ఖాతాలో జమ చేసిందా అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ మొత్తం రూ.19,445 కోట్లకు గానూ రూ.14,000 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలిన ఐదు వేల కోట్లు కూడా నెల రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ధరణి వద్దు పట్వారీ వ్యవస్థ తీసుకొస్తానని కాంగ్రెస్ నాయకులు గతంలో చెప్పిన మాటలకు గడ్డి కౌంటర్ ఇచ్చారు మంత్రి కేటీఆర్. పట్వారీ వ్యవస్థ వస్తే దళారులు విజృంభిస్తారని తెలిపారు. 55ఏళ్లు తెలంగాణ ఇవ్వకుండా, కరెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. ఈ గ్రామంలో మంచిగా స్కూళ్లను నిర్మించుకున్నాం. మరోసారి అధికారంలోకి వస్తే మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందుబాటులోకి తెస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు .





## పద్మారావు కే మజ్లిస్ నేతల ఏకగ్రీవ మద్దతు

సికింద్రాబాద్ : సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు సికింద్రాబాద్ నియోజకవర్గ మజ్లిస్ పార్టీ నేతలు మద్దతు తెలిపారు. చిలకలగూడ, వారసిగూడ, మహమ్మద్ గూడా, లాలాగూడ ప్రాంతాలకు చెందిన మజ్లిస్ పార్టీ నేతలు సికింద్రాబాద్ లోని ఆయన నివాసంలో ఆదివారం పద్మారావు గౌడ్ తో సమావేశమై ఈ మేరకు తమ నిర్ణయాన్ని ప్రకటించారు. సికింద్రాబాద్ లో ముస్లిం ల సంక్షేమానికి తాము కల్పించిన ప్రాముఖ్యతను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా వారికీ వివరించారు. వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

క్రైస్తవుల సంక్షేమానికి నిరంతర కృషి : పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ లోని వివిధ చర్చీలను డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. మెట్టుగూడ లోని సెయింట్ మార్క్స చర్చ్ లో జరిగిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ను పాస్టర్ లు ఆశీర్వదించారు. అనంతరం చర్చ్ వెలుపల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసినట్లు తెలిపారు. క్రైస్తవుల ప్రయోజనాల పరిరక్షణకు పాటు పడ్డానని, చర్చిలకు అండగా నిలిచానని తెలిపారు. సెయింట్ మార్క్స చర్చ్ పునర్నిర్మాణం లో పద్మారావు గౌడ్ కీలక పాత్ర నిర్వహించారని చర్చ్ పాలక మండలి ప్రతినిధి మోజెస్ ప్రశంశించారు. కార్యకరమంలో కార్పొరేటర్ రాసురి సునీత, యువ్ నేత కిషోర్ కుమార్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు. వివిధ చర్చిల వద్ద కార్పొరేటర్లు, బీ ఆర్ ఎస్ నేతలు ప్రార్ధనలలో పాల్గొన్నారు.

### పద్మారావు గౌడ్ కే స్కూల్ నిర్వాహకుల మద్దతు

సికింద్రాబాద్ లోని అన్ని ప్రయివేటు స్కూల్స్ నిర్వాహకులు డిప్యూటీ స్పీకర్, బీ.ఆర్.ఎస్. అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు ఎన్నికల్లో తమ బేషరతు మద్దతు

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లో కావ్య జ్యోతి ఆధ్వర్యంలో 7,8 వార్డులలో గడ్డం వినోద్ చేతి గుర్తుకే మన ఓటు భారీ మెజార్టీతో గెలిపించలని యువకులు మహిళలు పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగింది ఇంటింటికి వెళ్తూ. గ్యారంటీ కార్డు ప్రతి ఒక్కరికి ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలపై ప్రతి ఒక్కరికి వివరిస్తూ తెలంగాణ. ఇచ్చిన సోనియా గాంధీ. రుణం తీసుకోవాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని ఇంటింటికి వెళ్లి కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కావ్య జ్యోతి, దవ రమేష్, సల్ల సంజీవ్ రెడ్డి, మొగురం సమ్మయ్య బస్తీ మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి గ్రేటర్ మాల జేఏసీ నాయకుల మద్దతు



తెలంగాణవీణ, మల్కాజిగిరి ; తెలంగాణలోని మాలల అభివృద్ధి కోసం, ప్రభుత్వానికి పెట్టిన డిమాండ్లు అంగీకరిస్తూ నందుకు గ్రేట్ హైదరాబాద్ మాల జేఏసీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి పూర్తి గా మద్దతి ప్రకటిస్తున్నట్లు తెలంగాణ మాల జేఏసీ చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య తెలిపారు. ఆదివారం నేరేడ్ మెట్ లోనీ జీకే హోమ్స్ లో ఆదివారం విలేకరుల సమావేశంను నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావుల అంజయ్య మాట్లాడుతూ నవంబర్ 26 అంబేద్కర్ రాసిన రాజ్యాంగంను, రాజ్యాంగ సభ అధికారికంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మాలల జేఏసీ బిఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కి పూర్తి మద్దతును తెలియజేశారు. హైదరాబాద్ మాలల జేఏసీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు పెట్టడంతో వారు అంగీకరించారని, నగరంలో మాలల భవనం, నగరంలోని అంబేద్కర్ భవనం పునర్నిర్మాణం, దళిత బంధును మాలలకు సమాన వాటా ఇవ్వడం లాంటివి బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెప్పడంతో సానుకూలంగా స్పందించి, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హామీలను పూర్తి చేస్తామని అనడంతో, దీనిని పరిగణలోనికి తీసుకొని మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. మల్కాజిగిరి పరిధిలో మాలలందరూ బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్**



తెలంగాణవీణ, జవహర్ నగర్: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ తో కలిసి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల మాయమాటలకు మోసపోవద్ధని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. రజక సంఘం సంపూర్ణ మద్దతు..! కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని కార్పొరేషన్ రజక సంఘం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే సామాజిక న్యాయం జరుగుతుందని తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు.

## బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల కు ఓటుతో గజ్వేల్ ప్రజలు బుద్ధి చెప్పాలి

**స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీరుడి స్వామి**



లంగాణ వీణ, సిద్దిపేట్ జిల్లా మర్కుక్ మండల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో కోట మైసమ్మ టెంపుల్ దగ్గర నుంచి స్టార్ట్ చేసి ఇంటింట ప్రచారము చేశారు అగ్గిపెట్ట గుర్తుకే ఓటు వేయాలని గజ్వేల్ ప్రజలకు ఇంటింటా ప్రచారంలో ప్రజల దగ్గరికి వెళ్లి 9 సంవత్సరాల నుండి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ ఇప్పటివరకు ఎలాంటిది చేయలేదు మూడెకరాల భూమి గానీ దళిత బంధు గాని డబుల్ బెడ్ రూమ్లలో నిరుద్యోగ భృతి గాని రుణమాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి గ్రూప్ వన్ గ్రూప్ టూ లో నోటిఫికేషన్ వేసినట్టే వేసి కోర్టు కేసు ద్వారా మూసేశారు ఎగ్జామ్స్ ప్రజలకు ఇవన్నీ ఎత్తు ప్రజలను అగ్గిపెట్ట గుర్తుకే ఓటు వేయాలని కోరారు గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు ఆలోచన చేయాలి పెద్ద హామీలను చెప్పడమే దాకా ఒక్కటి కూడా నెరవేర్చట్లేదు ప్రజలను పట్టించుకోని నాధుడే లేడు ప్రజలారా ఇప్పటికైనా ఆలోచించి మీ ఓటు ద్వారా ఆలోచించి వేయండి అగ్గిపెట్ట గుర్తుకే వేసి నన్ను గెలిపించగలరని ఆశీర్వదించాలని కోరారు.





# బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బిజెపిని గెలిపించండి

మొదటి పేజీ తరువాయి..

రావుల బాలకృష్ణ,బాలరాజు, మహంకాళి లక్ష్మణ్,గొరిగే కృష్ణ,గోల్లూరి అంజయ్య,శ్రీశైలం యాదవ్,బోరంపేట మురళి కృష్ణ,గంగ పుత్ర సంగం రాష్ట్ర నాయకులు వేప్పటి శ్రీనివాస్,నవీన్ గౌడ్, మున్నాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మారావు కే మజ్లిస్ నేతల ఏకగ్రీవ మద్దతు

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. సికింద్రాబాద్ లోని పద్మారావు గౌడ్ నివాసంలో ఆదివారం తెలంగాణా రాష్ట్ర గుర్తింపు పొందిన విద్యా సంస్థల యాజమాన్యాల సంఘం (టీ ఆర్ ఎస్ ఎం ఏ) ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో పద్మారావు గౌడ్ కు తమ సంఘం పక్షాన మద్దతు తెలుపుతూ లేఖను అందించారు. గత పదేళ్ళ కాలంలో సికింద్రాబాద్ లో విద్య సంస్థల యాజమాన్యాలకు పద్మారావు గౌడ్ తన వంతు సహకారం అందించారని సంఘం అధ్యక్షుడు మంచాల రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ.ప్రకాశ్ తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో విద్యా సదుపాయాల మెరుగుదలకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అన్ని వర్గాలు తమ ప్రభుత్వానికి బాసటగా నిలిచి హ్యాట్రిక్ సాధించడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం నేతలు గుప్తా, మురళీధర్, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### యాదవ మహా సభ మద్దతు

అఖిల భారత యాదవ మహా సభ తార్నాక శాఖ ప్రతినిధుల బృందం బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ తో సమావేశమైంది. తమ సంఘం పక్షాన బేషరతుగా ఏకగ్రీవ మద్దతునిస్తున్నట్లు నేతలు అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నేతలు శ్రీనివాస్ యాదవ్, మురళి యాదవ్ తదితరులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో భారీ ఆధిక్యతతో పద్మారావు గౌడ్ విజయం సాధిస్తారని వారు ఆకాంక్షించారు. తనకు మద్దతు తెలిపిన యాదవ్ సంఘం నేతలకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

**నోటుకి ఓటు అమ్ముకుంటే**
**ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే!**
**జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతి**
**డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా..శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ**

హైదరాబాద్, నవంబరు 26, ప్రజా జ్యోతి : ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే – మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతి అన్నారు.ఆదివారం తుర్కం యాంజల్ (అంబెడ్కర్ విగ్రహం)షేరిగూడ(గాంధీ విగ్రహం),పోచారం, సెంటర్లలో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి – ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఖదిజ్ఞాసి వంశీ, జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతి,ఖదిజ్ఞాసి జగదీష్ ,పార లీగల్ వాలంటీర్ ఉత్తమ్ కుమార్ ,తుర్కం యాంజల్ మునిసిపాలిటీ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి,ప్రశాంత్,రాజులతో కలిసి ఆవిష్కరించారు.జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతి మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువరిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తృతమైన ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.జైభారత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఖదిజ్ఞాసి వంశీ మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లర దొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్ల ముందే దోచుకుపోతారన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే– భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు.సాఫ్ట్ వేర్ ఇంజినీర్ జగదీష్ మాట్లాడుతూ నోటుకి ఐదేళ్ల భవిష్యత్తుని అమ్మిన మనిషి శవంతో సమానం – నాయకులు పోస్తున్న మద్యానికీ, పడేస్తున్న నోటుకీ ఓటుని అమ్ముకుంటున్నందుకు సిగ్గులేదా అని ఓటర్లని పదునుగా ప్రశ్నిస్తూ లక్షలాది పోస్టర్లద్వారా, ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఓటర్లను జైభారత్ జాగృతం చేస్తుందన్నారు. పారా లీగల్ వాలంటీర్ ఉత్తమ్ కుమార్ మా ట్లాడుతూ ఎన్నికల్లో వోటర్లు తమ ఓట్లను డబ్బుకి మద్యానికి కాకుండా మంచి వ్యక్తులను ఎన్ను కొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. అనంతరం పట్టణంలో పలు చోట్ల ఫాంప్లెట్స్ ను పంచడం, పోస్టర్లను అతికించడం జరిగింది.







